క్లుప్తంగా

ఇంటింటా ప్రచారం


రాకెట్ల తండాలో ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: మండలంలోనా రాకెట్ల తండాలో గిరిజన విభాగం నాయకులు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం ఇంటాంటా ప్రచారం చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గిరిజన బతుకుల్లో వెలుగులు నిండాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుంకేనాయక్, నాగరాజునాయక్, వెంకటేష్‌నాయక్, ప్రసాద్‌నాయక్, కేదార్‌నాయక్, శీనానాయక్, చంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ధాబా దగ్ధం

బెళుగుప్ప: గుండ్లపల్లి వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న సతీష్ ధాబా షార్ట్ సర్క్యూట్‌తో సోమవారం అర్ధరాత్రి దగ్ధమైంది. బాధితుడు ఉప్పర రామాంజనేయులు తెలిపిన మేరకు.. అర్ధరాత్రి ఉన్నపళంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ధాబా మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ధాబాలోని నిత్యావసర సరుకులు, ఫర్నీచర్ కాలిబూడిదయ్యాయి. ఇటీవల బృందావనం మహిళా సంఘంలో కుమారుడు సతీష్ వివాహం కోసం అప్పుగా తెచ్చుకున్న రూ.2లక్షల నగదు కాలిపోయింది. దాబా కాలిపోవడంతో రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు. నక్కలపల్లి, గుండ్లపల్లి సర్పంచులు రామిరెడ్డి, పురుషోత్తంలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

గుజిరీ దుకాణంలో అగ్ని ప్రమాదం

కుందుర్పి: మండల కేంద్రంలో నూరుల్లాకు చెందిన గుజిరీ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించి రూ.లక్ష ఆస్తినష్టం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి, దుకాణంలోని మొత్తం గుజిరీ సరుకు కాలిపోయింది. స్పందించిన పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు నూరుల్లా కోరుతున్నాడు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం


ముస్లింలతో మాట్లాడుతున్న ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ముస్లింలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలోని ముస్లిం సమస్యలపై ఎంపీ తలారి రంగయ్యతో చర్చించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, ఈడిగ కమిటీ ప్రెసిడెంట్ రసూల్, మసీద్ ముతవల్లి బాషా, కలాం, కలీమ్, దాదా, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఆప్జల్, పట్టణ ముస్లింలు దాదా, రహిం, టిప్పు, సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయం, లైబ్రరీ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించేందుకు ఎంపీ తలారి రంగయ్య రూ.6 లక్షలు చొప్పున మంజూరు చేశారు. మంగళవారం సర్పంచ్ మారుతేశ్వరి, లైబ్రరీ సిబ్బందికి చెక్కులను అందించారు. అలాగే సీఎంఆర్ఎఫ్ కింద ఎనుములదొడ్డికి చెందిన సయ్యద్ హుసేన్‌కు రూ. 50వేలు, రుద్రంపల్లి గంగమ్మకు రూ.50వేల చెక్కులు అందించారు. కార్యక్రమంలో వైకేపీ ఏసీ రాధారాణి, ఎల్‌సీ కామరాజు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు


గడేకల్లులో మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పావతి

విడపనకల్లు: కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందని ఎంపీపీ పుష్పావతి అన్నారు. మంగళవారం మండలంలోని గడేకల్లు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, నాయకులు భీంరెడ్డి, హంపయ్య, హేమంత్, ప్రసాదు, తిక్కన్న పాల్గొన్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

ఉరవకొండ: స్థానిక ఈశ్వరమ్మ ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలను మంగళవారం నిర్వహించారు. బెస్త సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తిప్పయ్య మాట్లాడారు. కార్యక్రమంలో బెస్తసేవా సంఘం గౌరవ అధ్యక్షుడు రామన్న, మండల అధ్యక్షులు బెస్తహరి, రామాంజనేయులు, వెంకటేసులు, పట్టణ నాయకులు ఎర్రి, వీరేష్, సాయికృష్ణ, సర్వేష్, శ్రీనివాసులు, మురళి, ఫక్కీరప్ప, అనిల్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతో ఉత్తీర్ణత 'పది'లం

విద్యార్థి భవిష్యత్తుకు 'పదో' తగరతి తొలిమెట్టు. ఈ మెట్టు ఎక్కితే ఉన్నత విద్యకు పదోన్నతి లభించినట్లే. ఈ నేపథ్యంలో ఉత్తమ బోధనతో ప్రత్యేక సాధన చేసేలా విద్యాశాఖ 'అనంత సంకల్పం' పేరుతో వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తోంది. పది ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పోటీ కృషి చేస్తోంది. మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తోంది.

- శతశాతం ఫలితాలే లక్ష్యంగా బోధన
- ప్రణాళికాబద్ధంగా 'అనంత సంకల్పం' అమలు
- మార్చి 18న పది పరీక్షలకు సన్నద్ధం

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో సుమారు వందకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 10,838 మంది రెగ్యులర్, 3,846 మంది ప్రైవేట్ విద్యార్థులు పది పరీక్షల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 11 నుంచి ఈ ఏడాది మార్చి 18 వరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. గత నెల 23 నుంచి ఫార్మెటివ్-3 పరీక్షలు నిర్వహించగా, ఈ నెల 23 నుంచి ప్రీఫైనల్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులు ఎలాంటి టెన్షన్‌కు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు.


రాయదుర్గం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

వందశాతం ఉత్తీర్ణత సాధిస్తా



పది పరీక్షల్లో వందకు వంద శాతం మార్కులు సాధిస్తా. తమ ఆలోచనకు తగ్గట్టుగా పాఠశాలలో ఉపాధ్యాయులు శిక్షణ కొనసాగిస్తున్నారు. బోధనతో పాటు స్టడీ అవర్స్ పెంచారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా అభ్యసనం చేస్తున్నా.

– హారిక, పది విద్యార్థిని, అభ్యుదయ పాఠశాల, రాయదుర్గం

బోధన అద్భుతం



కేజీబీవీలో పంచతంత్రం పేరుతో బోధన సాగుతోంది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. సీఆర్‌టీలు, ఎస్‌ఓ ప్రత్యేక చొరవ తీసుకొని పరీక్షల్లో సత్తా చాటేలా తీర్చిదిద్దుతున్నారు.

– పీ శిరీష, కేజీబీవీ, బీటీపీ, గుమ్మఘట్ట మండలం

నియోజకవర్గాల వారీగా పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఇలా..		
నియోజకవర్గం	రెగ్యులర్	ప్రైవేటు
రాయదుర్గం	4,602	1,282
కళ్యాణదుర్గం	3,022	847
ఉరవకొండ	3,214	1,717

నిత్యం పర్యవేక్షణ



పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నాం. నిత్యం పర్యవేక్షణ కూడా పెంచాం. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా రెండు నెలల నుంచి కసరత్తు ప్రారంభించాం.

– షబానాబేగం, కేజీబీవీ ఎస్‌ఓ, బీటీపీ

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి



ఫార్మెటివ్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థుల కోసం సమయాన్ని కేటాయించి, సందేహాలను నివృత్తి చేస్తున్నాం.

– గౌరీశంకర్, హెచ్‌ఎం, హెచ్.సిద్ధాపురం, డీహీరేహాళ్

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు


పార్టీలో చేరుతున్న శివరామిరెడ్డి కాలనీవాసులు

ఉరవకొండ: పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీకు చెందిన 45 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శివరామిరెడ్డి కాలనీలోని మొదటిరోడ్డులో ఉన్న 30 కుటుంబాలు కాటి కాపుల వర్గానికి చెందిన నాగరాజు, దయాసాగర్, చంద్ర, శీను, రవి, మల్లికార్జున, సుధాకర్, రమేష్, సుదర్శన్, ఉలిగప్ప, తదితరులు చేరారు. మసీదు ఏరియాలో ఉన్న 15 కుటుంబాలు మారుతి, రామాంజి, వెంకటేసులు, రామకృష్ణ, శ్రీరాములు, లాలుస్వామి, తదితర కుటుంబాలవారు చేరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీం, ఆసీఫ్, అమర్నాథ్, బేల్దార్ శర్మాస్, బేల్దార్ అబ్దుల్, షేక్‌తాజు, పాముల రంగప్ప, జోగి అంజి తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

గుమ్మఘట్ట: జగనన్న లేఅవుట్‌లలో పట్టాలు పొందిన లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని గ్రామ రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో గ్రామ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మరో రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

మహిళా సాధికారతకు పెద్దపీట


మహిళా సంఘ సభ్యులకు 'ఆసరా' మెగా చెక్కు అందిస్తున్న ఎంపీ రంగయ్య తదితరులు

- ఆసరా సంబరాల్లో ఎంపీ రంయ్య

కుందుర్పి: మహిళల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోందని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. మంగళవారం కుందుర్పిలో మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం మహిళలకు రుణమాఫీ పేరుతో మోసం చేశారన్నారు. జగనన్న ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలు తీసుకున్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని ఇచ్చిన హామీ మేరకు పూర్తి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల అభివృద్ధికి రూ.3 లక్షలా 50 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. 125 సార్లు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం నుంచి రూ.300 కోట్లు తెచ్చామన్నారు. ఇందులో కళ్యాణదుర్గం – తుముకూరు రైల్వే లైన్‌కు రూ.250 కోట్లు, కన్నేపల్లి- భూపసముద్రం బ్రిడ్జి నిర్మాణానికి రూ.30 కోట్లు, వివిధ గ్రామాల లింకు రోడ్లకు రూ.13 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అక్కచెల్లెమ్మలందరూ అటు ఎంపీకి, ఇటు ఎమ్మెల్యే స్థానాల ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు బటన్ నొక్కి, జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, శ్రీలక్ష్మీ, సచివాలయ కన్వీనర్,రాము, కోఆప్షన్ సభ్యుడు ముజీ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ లింగప్ప, నాయకులు గోళ్ల సూరి, దొణస్వామి, ఎంఎస్ రాయుడు, సర్పంచులు మారుతేశ్వరీ, అతావుల్లా, గోవిందమ్మ, విజయ్, గంగధర్, ఎంపీటీసీలు గంగమ్మ, ఓనాథ్, ఈరన్న ఐకేపీ ఏసీ రాధారాణి, ఐకేసీ సిబ్బంది పాల్గొన్నారు.


ఆసరా సంబరాల సభకు హాజరైన మహిళా సంఘాల సభ్యులు

జగనన్న సంస్కరణలు దేశానికి ఆదర్శం

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


వజ్రకరూరులో వలంటీర్లను సన్మానిస్తున్న విశ్వేశ్వరరెడ్డి తదితరులు

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ఆయన అమలు చేసిన సంక్షేమ సంస్కరణలు దేశానికే ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామ వలంటీర్లకు వందన కార్యక్రమం, పురస్కారాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

వలంటీర్లకు సన్మానం ..

అనంతరం సేవావజ్ర అవార్డుకు ఎంపికైన చిన్న హోతూరు వలంటీర్ బాల్యం లావణ్య, సేవా రత్నకు ఎంపికైన సాకే రాధ, దాదాఖలందర్, నిఖిత, చిన్న ఓబుళేసు, లలిత, సేవామిత్ర అవార్డుకు ఎంపికైన గ్రామ వలంటీర్లకు విశ్వేశ్వరరెడ్డి పురస్కారాలు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలలిత, తహసీల్దార్ మహమ్మద్ రఫీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సోమ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, మార్కెట్‌క మిటీ చైర్మన్ సుశీలమ్మ, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్ ,ఎంపీటీసీలు ఫీరోజ్‌బాను, నాగలక్ష్మి, మాజీ వైఎస్ ఎంపీపీ నారాయణప్ప, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

వజ్రకరూరు: పందికుంటకు చెందిన తిరుపతిరాజుకు మంజూరైన రూ.2లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మంగళవారం అందించారు. పందికుంట సర్పంచు ఉమామహేశ్వరి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, సీనియర్ నాయకుడు హిమవంత్‌రాజు పాల్గొన్నారు.

బెళుగుప్ప: బెళుగుప్పలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నక్కలపల్లికి చెందిన అనంతమ్మకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.70 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే విశ్వ అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీ పెద్దన్న, గ్రామ సర్పంచ్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, నాయకులు ముత్యాలరెడ్డి, గోవిందరెడ్డి, కేశవరెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు, ప్రభుత్వానికి వారధులు వలంటీర్లు

బెళుగుప్ప: ప్రజలు, ప్రభుత్వానికి వారధులు వలంటీర్లు అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బెళుగుప్ప సచివాలయం-1 వద్ద ఎంపీపీ పెద్దన్న అధ్యక్షత వహించారు. ఈఓఆర్‌డీ మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నికల ముందు మాత్రమే ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ప్రజలు గుర్తుకువస్తారన్నారు. నాలుగున్నరేళ్ల ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఇప్పుడేమో ఓట్లకోసమే ప్రజల వద్దకు వస్తున్నాడన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు ప్రదానం ..

మండలంలోని వలంటీర్లు ఎర్రగుడి వేదవతి, శీర్పి అస్మత్‌బీ, గుండ్లపల్లి రమేష్, కాలువపల్లి ప్రభావతి, దుద్దేకుంట హనుమంతుతో పాటు మరో 227 మంది సేవా మిత్ర పురస్కారాలు అందించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వ వలంటీర్లను సన్మానించారు. విశ్వేశ్వరరెడ్డిని తగ్గుపర్తి వైస్ ఎంపీపీ పుష్పావతి, నాయకులు రాజగోపాల్, ఎర్రిస్వామి, వలంటీర్లు సన్మానించారు. గ్రామంలోని చితంబర్‌రెడ్డిని, నాయకులు గోపాల్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డిని విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల ఉప కన్వీనర్ కరుణాకర్, వైకేపీ మండల అధ్యక్షురాలు ఉమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు రామిరెడ్డి, ఎండీ పెద్దన్న, ప్రకాశ్‌రెడ్డి, రమేష్, ప్రసాద్, సీనియర్ నాయకులు జె.భాస్కర్‌రెడ్డి, నక్కలపల్లి మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, బెళుగుప్ప రామేశ్వరరెడ్డి, ముత్యాలరెడ్డి , మారుతీరెడ్డి, వెంకటరెడ్డి, ఎర్రిస్వామి, గోపాల్, గాంగ్యానాయక్, రాజగోపాల్, పూలప్రసాద్, గంగాధర్, బ్రహ్మయ్య, తిమ్మన్న, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


వలంటీర్లను సన్మానిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని కోరుతున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 43 ఉడేగోళం, బ్రహ్మసముద్రం, బెణికల్లు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లిన ఆయన ప్రజల యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, బ్రహ్మసముద్రం సర్పంచు కురుబ వన్నప్ప, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, బ్రహ్మసముద్రం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశులురెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున, వేమన, గోపాల్, ఆంజనేయులు, రామచంద్ర, సురేష్ రెడ్డి, కురుబ హనుమంతరెడ్డి, కిశోర్, తేజ, పాటిల్ రామలింగారెడ్డి, జేజేటీ నగేష్, శరబయ్య, దేవేంద్ర, ఎస్‌సీ సెల్ జిల్లా కార్యదర్శి గోపి, రాయదుర్గం మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణీ, మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఉరవకొండ: ఉరవకొండ నుంచి వెలిగొండ గ్రామం వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ నరసింహులు మంగళవారం పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా వెలిగొండకు రోడ్డు లేక గుంతల రోడ్డుతో ఇబ్బందులు పడేవారన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి కృషి ఫలితంగా రూ.1.85 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తున్నట్లుతెలిపారు.

విడపనకల్లు: గడేకల్లు,డొనేకల్లు, హంచనహాల్ గ్రామాల మీదుగా వెళ్తున్న 67వ జాతీయ రహదారి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డిని మంగళవారం కోరారు. దుమ్ము వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాల్లో ఉంటున్న ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆర్డీఓకు వివరించారు.

ప్రజల వద్దకే వైద్యం

కణేకల్లు: 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో ప్రజల చెంతకే వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గెనిగెరలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం జరిగింది. వైద్య శిబిరంలో డాక్టర్లు విజయకుమార్‌నాయక్, పావతి, చంద్రశేఖర్, ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ ఇజాజ్‌హుసేన్‌లు 462 మందికి వైద్య పరీక్షలు చేశారు. నాయకులు అంబాపురం భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బోయ రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకల్కీ ఆలయ వార్షికోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కణేకల్లు రోడ్డులో వెలసిన కల్కి ఆలయం ఎనిమిదో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. లోక కల్యాణార్థం శ్రీఅమ్మ భగవాన్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు, పల్లకీసేవ, శ్రీపరం జ్యోతి శ్రీచక్రపూజ చేయించారు. అనంతరం 100 మంది మహిళలకు సామూహిక సీమంతం చేశారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: సంక్షేమ సారథి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని 74 ఉడేగోళంలో అన్నివర్గాల గ్రామపెద్దలు, పార్టీ నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. మెట్టు మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకునేలా ఓ పథకం కూడా అమలు చేయలేదన్నారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, మరోమారు అపద్ధాలు చెప్పి ఓట్ల కోసం ప్రజలకు గాలం వేయడానికి సిద్ధమయ్యాడన్నారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, మాజీ సర్పంచ్ గురుసిద్ధప్ప, మద్దానేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ బసవరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు జయణ్ణ, ఎంపీటీసీ అరుణ్ కుమార్, కౌన్సిలర్ సంజీవ, మహానంది, అప్పాజి, మల్లికార్జున స్వామి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గం: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ, పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాబోవు ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని కోతిగుట్టలో వెలసిన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, నాయకుడు పోరాళ్ల శివ, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి లక్ష్మీ బజారులోని ప్రధాన రహదారి వద్దనున్న వ్యాపార సముదాయాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, గుమ్మఘట్ట కేఎం రాజు, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పోరాళ్ల గోవిందరాజులు, ఐనాపురం మంజు, ఫకృద్దీన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పార్టీ ముఖ్య నాయకులు వరకూటి హంపారెడ్డి, మురడి మురళీ మోహన్‌రెడ్డి, ఆర్డీ కాంతారెడ్డి, గౌని శ్రీరామిరెడ్డి, బోర్‌వెల్ ఆనందరెడ్డి, జయంతి విష్ణుతేజ, కోఆప్షన్ కడ్డిపుడి నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు దివాకర్, నిజామ్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజారోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

కూడేరు: పి.నారాయణపురంలో ఎంఎం హళ్లి, నారాయణపురం ప్రజలకు సర్పంచ్ హనుమంత రెడ్డి, ఎంపీపీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారిణి సౌమ్యరెడ్డి, వైద్యులు కుముద, అర్జున్, సఫియాలు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రవీంద్ర, ల్యాబ్‌టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంహెల్‌హెచ్‌పీలు మాధవి, రేష్మ, శిరీనా, మీనా,రాణి, లోకేశ్వరి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మోపిడిలో ఆరోగ్య సురక్ష శిబిరం

ఉరవకొండ: మండలంలోని మోపిడిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంగళవారం స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్‌నాయక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తేజప్రతిమ, కంటి వైద్యనిపుణులు చందన్ దాదాపు 450 మందికి వైద్య పరీక్షలు చేశారు. సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్టు మంగమ్మ, సీహెచ్‌ఓ భవాని పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘం పరిధిలోని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ మాలిక్ తెలి పారు. పట్టణంలోని 1,2,6,8,9,12,15వ సచి వాలయాల పరిధిలోని 2,4,10,11,12, 21,27 వార్డుల్లో 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిజాయితీ చాటుకున్న డ్రైవర్

రాయదుర్గం రూరల్: టి.వీరాపురానికి చెందిన హేమలత హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్ నుంచి రాయదుర్గానికి మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ, సీట్లోనే చిన్న హ్యాండ్ బ్యాగ్‌ను వదిలేసి దిగి వెళ్లిపోయింది. బస్సు డిపోలో నిలిపిన డ్రైవర్ ఆంజనేయులుకు 3వ నంబర్ సీటులో హ్యాండ్‌బ్యాగ్‌ను గమనించి, రిజర్వేషన్ చార్ట్‌లో ఉన్న ఫోన్ నంబర్‌కు కాల్ చేసి, విషయం తెలిపాడు. తన పర్సులో 2.5 తులాల నల్లపూసల బంగారు చైను, రూ.,3500 నగదు ఉన్నట్లుగా బాధితురాలు తెలిపింది. డిపో వద్దకు చేరుకున్న బాధితురాలి భర్త పసుపులేటి వన్నప్పకు పర్సును ఆన్ డ్యూటీ కంట్రోలర్ వై.శ్రీరాములు , డ్రైవర్లు ఆంజనేయులు, ఆర్ఎస్ఎస్ నాయక్, కానిస్టేబుల్ అప్పగించారు.

నేడు వలంటీర్లకు సన్మానం

బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 11.30 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు.

రేపు వలంటీర్లకు సన్మానం

కళ్యాణదుర్గం రూరల్: మండల వ్యాప్తంగా ఉన్న వలంటీర్లను గురువారం సన్మానించనున్నట్లు ఎంపీడీఓ సాల్మన్ తెలిపారు.

నేడు వలంటీర్లకు అవార్డుల ప్రదానం

రాయదుర్గం: నియోజకవర్గంలోని కణేకల్లులో బుధవారం ఉదయం 9:30, బొమ్మనహాళ్ లో 11:30, డీ హీరేహాళ్‌లో 3:30 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు ఆలూరు చిక్క న్న, రామాంజనేయులు, వన్నూర్‌స్వామి తెలిపారు.